# సత్తెకాలం మనుషులు

"ఇంక రామారావు కానీకి మారడు"

ఇది రామారావు క్రొత్త పాలేరు పొలం నుంచి గడ్డిమోపు తెస్తూండగా మఱ్ఱిచెట్టు క్రింద కూర్చున్న మాణిక్యం అన్నమాట;

"వీడు మారినా మారకపోయినా అప్పులాళ్ళకి న్యాయంగా సరిపెడతాడంటావా? ...ఏమో...నాకు నమ్మకం లేదు..."

ఇది వెంకయ్యకి తోచిన పెద్దసందేహం:

"ఇద్దామనే ఉద్దేశంతోనే నంటయ్యా! హద్దూ పద్దూ లేకుండా 'ఇంతింత' అప్పులు చేసింది?"

ఇది ఉప్పరయ్య వెలిబుచ్చిన ఊహాపూర్వకమైన అభిప్రాయం.

"దొంగనోటులు పుట్టిస్తున్నాడంటోయ్"

ఇది వెంటనే వెలుపలికి వచ్చిన బాపనయ్య నిరంతర పరిశోధనా ఫలితం...

ఇది విన్నాకనే మాటాడకుండా కూచున్న మారయ్య ఉలిక్కిపడ్డాడు.

"ఏం, మారయ్యమామా? నీ బాకీమాట ఏమైనట్టు? చూడూ! దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి;"

ఇది కరణం కామేశ్వర్రావు అయాచితంగా—మారయ్యమీది మమకారంవల్లనే కాబోలు - ఇచ్చిన సలహా:

"ఇంట్లో ఏమున్నా ఉంటేనా చక్కబెట్టేది?...ఏమీ లేదు...హళ్ళికి హళ్ళి. సున్నకి సున్న."

ఇది మారయ్యకి వీరయ్య వెక్కిరింపు...

"పోస్ పోండిరా! కందకి లేని దురద పెండలాని కంట." ఇది మల్లయ్య చెణుకు:—.

"నిజమేనోయ్: నువ్వు చెప్పింది; ఆ వున్నది కాస్తాకూడా అటు యిటు పోతే చివరికి మిగిలేది దురదే; కానయితే అది మనక్కాదు; మారయ్యకి; ఆగలేక ఆ దురద మనం ఇప్పటినుంచీ పట్టించుకుంటున్నాం."

ఇది కరణం కామేశ్వరరావుగారి డెకాయింపు.

"పోనీ కాస్తో కూస్తో కరణపోడివి కదా! సలహా ఇవ్వరాదూ; చంపకపోతేనూ;"

ఇది ఇప్పటిదాకా మాటాడ కూరుకున్న మారయ్య బావమరిది మంగయ్య ప్రాధేయం.

"నువ్వులూ నూనే ఒకటే; తెలికలాడే ఎరుసు; మధ్య నాకెందుకు మంగళాష్టకాలు...అదీగాక ఇవ్వాలిసిందిస్తావా చస్తావా అని అడిగేదానికి నా సలహా ఏంటి?...ఎవడు చెప్పేదయినా ఒకటే... 'తకాయించడగవోయ్:' అని ... ఆమాట నా నోటంట అనిపించటమెందుకు...నేననను..."

ఇది కరణంగారు కదులుతూ 'కడుంగడు' తెలివితో ఇచ్చిన జవాబు మంగయ్య మారయ్యలు కూడా కరణంగారి ననుసరించి నడిచారు ...

మఱ్ఱిచెట్టుక్రింద మాత్రం ఆ దారినే వెడుతూన్న, గంగమ్మగారి గేదె ఇచ్చే పాలమీదా, దానికి వేసే మేతమీదా యథాశాస్త్రీయమైన చర్చ జరుగుతోనే ఉంది. ముఖ్యమన్య మాణిక్యంగారు 'రూలింగ్సు' ఇస్తూనే ఉన్నారు, ఎత్తయిన రాతిమీద కూచుని...

## "అనంతరం"

ఆ వూరికి మఱ్ఱిచెట్టు పార్లమెంటు భవనం వంటిది. మాణిక్యంగారు సభాపతి. ఆయన లేకపోతే మారయ్య. ఇద్దరూ లేకపోతే మంగయ్య? ఆ పదవీ స్వీకారం చేసి సభా మర్యాదలని కాపాడుతుంటారు. అందులో సభ్యులవాలంటే ఓటింగు పద్ధతీ లేదు, మరో పద్ధతీ లేదు. అందరూ అర్హులే; వృద్ధులయితే ప్రత్యేకత ఉంది...

* * *

గడిచాయి రెండురోజులు...

"దగ్గరున్న వేయిరూపాయలూ పుచ్చుకుని రామారావు ఎక్కడికో ఉడాయించా"డని మఱ్ఱిచెట్టు పార్లమెంటుకు విశ్వసనీయమైన వార్తని ఏ విలేఖరయితేం తెలిపాడు.

ఆ చర్చయింతర్వాత...

"క్రిందటి రోజున నూటయాభై రూపాయిలు పెట్టి ఒంగోలావుని కొనుక్కొచ్చాట్ట. ఏంటంటావా ధైర్యం?" అన్నాడు నూకయ్య.

"మొన్ననే నన లేదంటోయ్ దొంగనోటులు సృష్టిస్తున్నాడంటని; యింకే ముందబ్బాయ్!" అన్నాడు బాపనయ్య తన వాదన పునఃప్రతిష్ఠిస్తూ;

"ఏం చూసుకునంటావా గుండె ధైర్యం? ఎవరిబలమంటావ్" అన్నాడు దుప్పరయ్య.

"బాగుందయ్యోయ్! "దేవో నజానాతి కుతో మనుష్యః" అన్నారు పెద్దలిలాంటి విషయాల్ని గురించే;" అన్నాడు ముక్కుపొడుంపట్టు ఎక్కించిన తరవాత ఘాటుకి స్రవించే కన్నీళ్ళు తుడుచుకుంటూ శాస్త్రుల్లుగారు;

"అయినా మనకెందుకు పోనిద్దూ" అన్నాడప్పలస్వామి;

"అడుగో రామారావు" అన్నాడో దూరదర్శి;

"ఏబండి దిగేడంటావ్" అన్నాడు బాపనయ్య;

"ఆరుగంటల కోచీలో యేమో" అన్నాడొకడు.

"చేతిలో ఏదో సంచీ వున్నట్టుందే" అన్నాడింకొకడు.

"వెనకాలేదో మూటెత్తుకొని ఒస్తూ వున్నవాడు వాళ్ళ కొత్త పాలేరుగామూ!" అన్నాడు మరొకడు.

"అది బట్టలమూటలాగుందే?" అన్నాడొక సభ్యుడు. ఎవరికి తోచినట్టు వారూహిస్తున్నారు.

"నూటయాభై రూపాయిలకి ఆవుని కొన్నాడూ...రెండువందల రూపాయిలకి పాలేరుని పెట్టాడూ...నాలుగు బస్తాలు బియ్యం కొన్నాడూ...ఇవ్వేళ వెయ్యి రూపాయిలు పుచ్చుకుని రాజమండ్రి వెళ్ళి వస్తున్నాడూ ..పుట్టెడప్పు బుఱ్ఱమీద పెట్టుకుని జమీందారీ ఖర్చులు సాగిస్తున్నాడు గదా...అప్పులవాళ్ళకేమి సమాధానం చెబుదామనీ?!" అని నొక్కినొక్కి పలికాడు మంగయ్య...

"సమాధానం లేకేం? సీలు వేసిన అన్సరు ఒకటేవుంది...నీకూ బెబ్బెబ్బె. నీ యబ్బకూ బెబ్బెబ్బె;" అన్నాడు కామేశ్వరరావు వెటకారంగా...

"మహాదేవా! శంభో! పాహిమాం, ఘోరకలి." అన్నాడు శాస్త్రులుగారు...

"తుండు నెత్తిన వేసుకుని పోవలసివచ్చి ఎలాంటి దర్జా వలిగిస్తున్నాడో చూడు! జాతక పురుషుడు..." అన్నాడుప్పరయ్య...

"ఇంకా ఇలాంటి వెన్నున్నయ్యో!" అన్నాడు బాపనయ్య...

మారయ్యకి కంపగమెత్తింది..."సాటోడని మర్యాదగా ఊరుకుంటే ఎంతలేసిపనులకి తలపెట్టాడు ... ఎవ్వణ్ణీ నమ్మకూడదీరోజులో...హుఁ...కానీ...?"అన్నాడు...

## ★ "సత్తైకాలం మనుషులు" ★

"ఏంటయ్యా కానిచ్చేదీ! కానీకూడా రాదు. మనమిలా గూరుకుంటే;...సాటో డంట సాటోడు......డబ్బుదగ్గర సాటో డేంటయ్యా? ... తెగదీసి - తకాయించి - పనూలు చేసుకోక!..." అన్నాడుమంగయ్య ముఖంమీదపడ్డ గిరజాలజుట్టు వెనక్కి ఎగరేసి.

"మాతా పుత్ర విరోధాయ హిరణ్యాయ నమోనమః" అన్నాడు శాస్త్రిలుగారు.

మార రెయ్యొక్కసారి శాస్త్రులుగారివంక నిశ్చలంగా చూసి, గంభీరంగా సకిలించి, సగం కాలి ఆరిన చుట్టపతల పారేసి లేచి


# మలేరియా

చలి, జ్వరము, దేహ నొప్పులతో వచ్చును.

# 'పాలుడ్రిన్'

## మలేరియాను తరిమివేయును.

మలేరియాయొక్క ఈ లక్షణములు గమనించండి

మొదట చలిచే వణికించును. జ్వరము తగ్గి చెమటలు పోయును, దేహమంతటా నొప్పులుగా యుండును. ఈ లక్షణములున్నచో వెంటనే వైద్యునివద్దకు వెళ్లండి.

ఎల్లప్పుడు భోజనానంతరము గ్లాసునీళ్లతో 'పాలుడ్రిన్' సేవించవలయును.

వయస్కులకు, 12 యేండ్లకు మించిన వారికి: ఒక మాత్ర
6 నుండి 12 యేండ్లలోగల పిల్లలకు: అర్ధమాత్ర
6 యేండ్లు మించని పిల్లలకు: పావుమాత్ర
ప్రతి దినం జ్వరం తగ్గువరకు.

ICI

ICP 177




వెళ్ళిపోయాడు. మంగయ్యా అనుసరించాడు.

కామేశ్వరరావు వాళ్లు కొంతదూరం నడిచాక "ప్చ్" అని రెండోచర్చ ఉపక్రమించాడు...

*　　*　　*

గురవయ్యా, మారయ్యా, మంగయ్యా, బాపినీడు, వెంకటస్వామి ఇత్యాదులు రామారావు ఇల్లు చేరుకున్నారు.

ప్రహరీదాటి లోపలికి రావటంతోటే పంచపాళీలో కట్టివేసిన పరమటావుమీద మారయ్యా చూపూ, గురవయ్యదృష్టీ, ఒకేసారి ప్రసరింపబడి తిరిగి రావటంలో మధ్య కలుసుకుని వికటహాసం చేసుకున్నాయి...

అందరూ ఠీవిగా గంభీరగమనంతో సొంత యిళ్ళల్లోకి ప్రవేశించినట్టు లోపలికి వడిచారు.

అంతా ఊర్ధ్వప్రసారితదృష్టులై వాసాల, దూలాల, గట్టితనంచూచి ఖరీదుగట్టే ఆలోచనలో వున్నారుకాని; క్రింద కొకరూ చూట్టం లేదు. ఆ ఋణప్రదాతలు హాల్లో అందంగా అమర్చిఉన్న ఆసనాల్నలంకరించారు. గురవయ్య కుర్చీలవైపు సవిమర్శకంగా చూస్తున్నాడు.

"చేవవా? టేకువా? వార్నీసు మెరుపేనా? క్రొత్తవా?" ఇత్యాది సందేహసందోహంతో నిండిపోతోందతనిమనసు...

పెదవి విరుస్తున్నాడు...కనుబొమ లెగరేస్తున్నాడు..."హుఁ" అని ఆ హాలును బొగ్గు పులుసు గాలితో నింపుతున్నాడు...

వీళ్లొచ్చారన్న సంగతి విని లోపలేదో పనిచేసుకుంటూవున్న రామారావు వచ్చాడు ...తనూ ఓ కుర్చీలో కూర్చున్నాడు... అందరి ముఖాలవంకా చూశాడు... ఒక్కరూ మాట్టాట్టం లేదు...కాని; వారి వివిధ ముఖభంగిమలూ ఏంచెప్పుతున్నాయో రామారావుకి తెలుసు...

ఆ భాషకి లిపిలేదు...పదాలు లేవు... వాక్యాలులేవు...ఆ భాషని తెలుసుకోవాలని - స్వయంగా అభ్యసించాలని - ప్రయత్నించటం అట్టే అంత మంచి పనికాదు.. అంతకీ తప్పని సరయి నేర్చుకోవాలని గట్టి పట్టుదలవుంటే, వకే వక మార్గంవుంది... అది తనకి మొహమాటంగల వ్యక్తులదగ్గర - తనని కొద్దిగా అభిమానించే వ్యక్తులవద్ద - తీర్చలేని ఋణం చేయటమే...

చివరికి రామారావు చిరునవ్వు చిలికించాడు.

ఆ చిరునవ్వునుచూసి రామారావు నిర్వికార స్వభావ మెరిగివున్న ఆ పెద్దలాశ్చర్యపడలేదు...రామారావు అన్నాడు...

"బాబాయ్! మావా! తాతా! మీకందరికీ నేను కావలసినవాణ్నే...అందుచేతే మీరు రెండోకంటివాడికి తెలియకుండా ముప్ఫయివేలు పెట్టుబడి పెట్టారు.. మన రైతాంగాని కందరిలాగే నాకూ ఈ పాడు బ్యారను పొగాకువ్యవసాయంలో తట్టుకోలేని దెబ్బ తగిలిందని మీ కందరికీ తెలుసు...కౌలు పొలం ఎక్కువగా చేసిన మూలాని నా కింత దెబ్బ తగిలింది. ఇంక ఇంతలో నేను తేప్పరిల్లగలన నే ఆశ లేదు.. నేను నలుగురికీ చెప్పదగ్గవాణ్నే కాని ఒకరిచేత చెప్పించుకోదగ్గవాణ్ని కానుగదా!

"అసలు మీ అందరిళ్ళకీ వచ్చి నలుగురినీ ఓ చోట చేర్చి విషయం చెబుదామనుకున్నాను...కాని మీరే వచ్చారు...కాబట్టి నే చెప్పేమాట సాంతం విని పెద్దలు ఒక నిర్ణయానికి రండి...

"నాకున్న భూమి పదెకరాలు..రెండుకాళ్ళెడ్లు...ఈ యిల్లు ... ఇదీ ఆస్తి...మా ఆడాళ్ళకి వాళ్ల పుట్టింటారిచ్చిన రెండెకరాలు పొలం, 40 కాసుల బంగారు, ఓ వెయ్యి రూపాయిలు రొక్కం, పాత్ర సామానూ, ఉన్నాయి...అది మీరు ముట్టుకోరు గదా! - నా కింకేమీ ఆధారం లేకపోయినా మా ఆవిడ ఆస్తితో గడుస్తుంది. కాని 'ఆడదానిమీద ఆధారపడినవాడసలు వెధవ' అని అంటుంటారు గదా! కనక నా దారి నే చూసుకోవలసిందే!

"ఇంతకీ నే చెప్పొచ్చిందేమిటంటే నా జీవనానికి ఒక యెకరం పొలం, ఆ పరమటావూ, ఈ యిల్లూ మిగిలేట్టు చూసి, తక్కిన 9 ఎకరాల పొలం రెండుకాళ్ళెడ్లూ మీ ఋణంగా తీసుకోండి; ఇంక నా దగ్గర ప్రత్యేకంగా వున్నది...

"మొన్ననే నాలుగు బస్తాలు బియ్యం కొన్నాను. ఓ యేడాదికి మా కుటుంబానికి సరిపడ్డ బట్టలు కొన్నాను. నాలుగు వందల రొఖ్ఖంవుంది. రెండొందలు పాలేరుకి; ఒకవంద పైఖర్చుకి; ఒక వంద ఆ ఎకరంలో పెటుబడికి.

"ఆ ఎడ్లూ పొలం ఎంత దచ్చుధర కమ్మినా మీ అసలు మీకు గిట్టుతుంది... రాగా పోగా వడ్డీ నష్టం...నా సంసారం ఇంతగా చితికిపోయింది గదా... మీరా మాత్రం సాయం చేయండి...కాదూ కూడదంటే నే చేసేదేమీ లేదు..."

ఉన్నవాళ్లల్లోకి పెద్దవాడు మారయ్య...


సంతోష వివశుడయ్యాడు-అన్నాడు...

"నాయనా! నిన్ను మే మెరగమా? నువ్వేదోవిధంగా బాగుపడ్డమే మాకు కావలసింది...అసలు నీకేమాత్రమో మిగులుద్దామని నే ననుకోనే అనుకున్నాను... భగవంతుడా మంచిబుది నీకూ పుట్టించాడు ...భేషయిన' పని...నువ్వొకడి చేత చెప్పించుకు నేవాడివిట్రా నాయనా... సరే! ఈ నాటికి నీ పని యీలాంటిదయింది...ఆ దైవము సుకూలించ లేదు. నువ్వేం చేస్తావు...ఇకనైనా ఆయన నిన్ను చల్లటిచూపు చూస్తాడు...బాబూ! నోరు మంచిదయితే ఊరు మంచిదవుతుంది...తప్పకుండా నువ్వు చెప్పినట్టే కానిద్దాం!... నువ్వు ఇకనైనా బాగుపడ్డం మాకు కావల్సింది...వెనక వడ్డీకేంలే; మా పెట్టెలోనే ఉంచుకుంటే వడ్డీ యెవరిస్తారు...అలాగే వడ్డీ కిచ్చుకోలేదనుకుంటాము...ఆ వక కరణం మునసబులను కేకేసి వ్యవహారం ఫైసలు చేసుకుందాం..."

"ఏఁ వంటారయ్యా" అన్నాడు మిగిలిన వారితో...

వారు కాదంటానికి వీలా?—

వెడుతూ వెడుతూ గురవయ్యా మంగయ్యా పరమటావువంక మూడ లేదు...... ★




ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
ధాతుపుష్ఠి, సంసారసుఖము ఇచ్చుటలో సాటి. లేనిది. విరాళచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము ఇచ్చును. రు. 2-8-0.
మదనమంజరి ఫార్మసీ
184, చైనాబజారు రోడ్డు, మదాసు-1.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పార్కురోడ్డు
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్డు
నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్డు
ఇతర కేంద్రాలల్లో ఏజెంట్లు కావాలి